కథ

సరైన నిర్ణయం

బి.ఎ.శ్రీదేవి

అందమైన పల్లెటూరు అది. పచ్చని చేలు, సన్నగా పారే పిల్లయేరు, కష్టాన్ని నమ్ముకుని పని చేసే పల్లె పడుచుల హంగామాతో కళ్లకు కనువిందు చేస్తోంది ఆ ఊరు. రోజుకు ఒకసారి మాత్రమే వచ్చే ఎర్రబస్సు మంచి కిందికి దిగాడు జయశేఖర్. ప్రతి వేసవి సెలవులకు పల్లెకు రావడం అతనికి సరదా. బుద్ధి తెలిసే వరకు వాయనమ్మ దగ్గర ఆ పల్లెలోనే పెరగడం వల్ల అతనికి ఆ పరిసరాలు చాలా దగ్గరి వాళ్లకు చేరువైన అనుభూతి కలిగిస్తాయి. వస్తూనే అతని స్నేహితులు చుట్టుముట్టి పట్నం విశేషాలు తెలుసుకున్నారు. 'అన్నీ ఇక్కడేనా రండి అలా మాట్లాడుకుంటూ వెళదాం' అంటూ ముందుకు సాగాడు జయశేఖర్ మిత్ర బృందంతో. 'శేఖర్! నాకు ఒక డౌట్ తీర్చవా! అడిగాడు చంద్రం అనే అతను. 'తీర్చకుంటే ఊరుకుంటావా అడుగు!' 'ఏమీ లేదు! మారుతున్న ఫ్యాషన్‌కు అనుగుణంగా నీ హెయిర్ స్టైల్ మార్చుకుంటున్నావా! లేక సెలూన్‌లో చేయిస్తున్నావా?' అన్నాడు ప్రతిసారీ మారుతున్న అతని హెయిర్ స్టైల్ చూసి. అతని మాటలకు అందరితోపాటు జయశేఖర్ కూడా నవ్వాడు. 'అవును ఇంతకూ పల్లె విశేషాలు ఏమిటి?' అడిగాడు జయశేఖర్. 'మన పల్లెలో ఏముంటాయి వార్లు, ఎద్దుల బండ్లు తప్ప' సమాధానమిచ్చాడు వారిలో ఒకడు. 'లేదు మేమంతా కలిసి ఒక చిన్న కాలేజీ ఏర్పాటు చేశాం. దాని పేరు 'కాలేజ్ ఆఫ్ కార్డ్స్'. ఇంకేం పనుంది ఇలా కాలక్షేపం చేస్తున్నామన్న మాట.' చెప్పాడు చంద్రం అనే వోడు.'ఏమిటీ కళ్లతో వెతుకుతున్నావు' 'సంజన కోసమేనా?' అడిగాడు గోపి. 'అవును' క్లుప్తంగా జవాబిచ్చాడు జయశేఖర్. 'వచ్చి వారం రోజులైంది. ఈ రోజు నీ కోసం ఏటిగట్టున ఎదురు చూస్తుంటానని చెప్పింది' అన్నాడు చంద్రం. 'ఈ ముక్క అనక ముందే చెప్పొచ్చుగదా! నేను వెళ్తున్నాను' అంటూ వడివడిగా కదిలాడు శేఖర్.

సంజన కూడా పట్నంలో చదువుకుంటోంది. సెలవుల్లో పల్లెకు వచ్చి వెళ్లూ ఉంటుంది.

'హాయ్ సంజూ! ఎలా వున్నావు?' పక్కనే కూర్చుంటూ అడిగాడు శేఖర్.

'బతికే వున్నాను' సూటిగా వచ్చింది సమాధానం.

అతని భృకుటి ముడిపడింది. సంజనకు అంత త్వరగా కోపం రాదు. ఆమె కోపంగా వుండటం తాను చూడటం ఇదే మొదటిసారి.

'ఏంటా జవాబు?' అడిగాడు.

తుపాను వచ్చే ముందు ఎగిసిపడే సంద్రంలా వుందతని మనసు.

'నేను విన్నది నిజమేనా?' అడిగింది సంజన.

తను విన్నది నిజం కాదు అని అతని నోటి వెంట వినాలనే ఆతో.

'నిజమే!' క్లుప్తంగా చెప్పాడు.

ఇంకెవరైనా అయితే ఆ పరిస్థితిలో ఈడ్చి ఒక్కటిచ్చుండేవారు. తమకు జరిగిన ద్రోహానికి పరిహారంగా. కానీ ఆమె అలా చేయలేదు.

'అమ్మాయి పేరు?' అడిగింది నెమ్మదిగా.

'రేఖ' చెప్పాడు ఆకాశం వైపు చూస్తూ... ఆమె కళ్లలోకి చూడలేక.

'ఎప్పటి నుంచి పరిచయం' నిర్లిప్తంగా అడిగింది.

'నువ్వంటే నాకిష్టం' అని ఆ అమ్మాయి చెప్పిన ప్పటినుంచి.'

'ఇలా చేయడం నీకు న్యాయంగా వుందా?'

'నే నిప్పుడు మాట్లాడటం లేదు. ఆ అమ్మాయి అంటే నాకిష్టం లేదు తెలుసా?' ప్రాధేయపడుతు న్నట్టుగా అన్నాడు శేఖర్.

'ఎప్పటినుంచి? ఛీ! నీ గురించి అంతా తెలుసు. నీవు వాతో మాట్లాడవద్దు' అని ఆ అమ్మాయి చెప్పినప్పటినుంచా.' అడిగింది సంజన కోపంగా.

'ఎవరు చెప్పారు ఇవన్నీ? ఎందుకిలా విసిగిస్తావు?' కోపంగా అన్నాడు శేఖర్.

'కోప్పడకు శేఖర్! నీతో తప్పితే వేర్లే వాళ్లతో

జీవితం పంచుకోవడం కలలో కూడా భరించలేను' ఏడుస్తూ చెప్పింది సంజన.

'సంజనా! ఇంకెప్పుడూ ఇలా జరగదు. తప్పయి పోయింది. నన్ను క్షమించు సంజూ...' అడిగాడు ప్రాధేయ పూర్వకంగా. అతని మాటల్లోని ఆ మాత్రం విన్నపానికే ఆమె కరిగిపోయింది.

'నేను రేపు ఊరికి వెళ్లిపోతున్నాను శేఖర్. ఇప్ప టికే క్లాసులు జరుగుతుంటాయి లెటర్ రాస్తూ వుండు. ఇక బయల్దేరతాను' అంటూ మూగ మనసుతో కదిలింది.

క్లాస్‌రూమ్‌లో కూర్చొని అమ్మాయిలంతా హాలి డేస్‌లో పెండింగ్ వున్న విషయాలన్నీ చెప్పేసు కుంటున్నారు. పంచరంగుల సీతాకోక చిలుకలకు మేమేమీ తీసిపోమన్న ధీమాగా ఆనందంగా వున్నారు వారంతా.

అంత కోలాహంలోనూ ఒక మూలన కూర్చొని పరధ్యానంగా ఆలోచిస్తోంది సంజన.

'ఏంటే సంజనా?అలా వున్నావు? ఇది విన్నావా మనకి కొత్తగా వస్తున్న తెలుగుసార్. మన క్లాస్ తప్ప ఏదైనా సరే ఇవ్వమని ప్రిన్సిపాల్ కాళ్లావేళ్లా పడి మార్పించుకున్నారంట. లేకపోతే పద్యాలు- పాటలుగా రాగం తీసేంత ఆవేశం ఉంటే ఎలా?' అంది సాహితి సంజు పక్కన కూర్చుంటూ. సాహితి, సంజన ఇద్దరూ బలపం కోసం కొట్లాడుకునే వయసునుంచీ స్నేహితులు. ఒకరంటే ఒకరికి ప్రాణం.

'అవునా! ఎలా గడిపావే? హాలిడేస్' నే నిన్ని మాటలు మాట్లాడుతున్నా ఏంటి బుట్ట బొమ్మలా కూర్చున్నావు. ఏం జరిగింది సంజూ' లాలనగా అడిగింది సాహితి.

జరిగిందంతా వూసగుచ్చినట్లు చెప్పకొచ్చింది సంజనా.

'బాధపడకు. రా! క్యాటిన్ కెళ్దాం' అంటూ బలవంతంగా తీసుకెళ్లింది సాహితి.

'ఆ అమ్మాయి పేరు ఏంటన్నావు?'

'రేఖ' చెప్పింది సంజన.

ఇప్పుడేం చేయాలనుకుంటున్నావు?' బాధపడుతూ కూర్చుందామనుకుంటున్నావా?' కోపంగా అడిగింది సాహితి.

'ఇందులో అతని తప్పేం లేదు. ఆ అమ్మాయే వచ్చి నువ్వంటే నాకిష్టం' అని చెప్పిందట. ఇతను కొంచెం క్లోజుగా మూవ్ అయ్యాడుట. అంతే జరిగిందట' అమాయకంగా బదులిచ్చింది సంజన.

' రేపు నేను కూడా వెళ్లి నువ్వంటే నాకిష్టం జయశేఖర్ అని చెబుతాను. నాతో కూడా క్లోజ్‌గా మూవ్ అవుతాడా' అంది సాహితి 'క్లోజ్'గా అన్న పదాన్ని వత్తి పలుకుతూ.

'సాహీ... నువ్వే ఇలా మాట్లాడితే ఎలా? నా' బాధ ఎవరికి చెప్పకోవాలి' బాధగా అంది సంజనా.

'లేదు సంజూ! నిన్ను బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. నీవు భవిష్యత్తులో బాధపడడం చూడకూ డదనే నా బాధ. నీకేం తక్కువ? అందం, డబ్బు, చదువు అన్నీ వున్నాయి. నీవు కోరుకున్న వాడిని తెచ్చి లక్షణంగా పెళ్లి చేసి పంపించే తల్లిదండ్రులు ఉన్నారు. వారానికి ఒకర్ని ఇష్టపడే బలహీన మన సున్న అతణ్ణి పెళ్లిచేసుకునే ఖర్మ నీకేం పట్టింది? ఈ రోజు నిన్నే చేసుకుంటానన్నాడు. రేపు నీకంటే అందం, డబ్బు, ఎక్కువున్న అమ్మాయి తారసప డితే అతనిలాగే చేస్తాడే సంజూ' ఆవేశం, దుఃఖం మిళితమైన గద్గద స్వరంతో చెప్పింది సాహితి.

'అతను చేసిందానికి నన్ను క్షమించమని కోరాడు సాహితీ' బాధగా చెప్పింది సంజన.

తన స్నేహితురాలి అమాయకత్వానికి నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు సాహితికి. మనసులో బాధ కళ్లలో కనిపించింది- నన్నటి కన్నీటి తెరతో.

'సంజూ ఇలా మాట్లాడుతున్నానని ఏమనుకోకు. నీవు సంతోషంగా ఉండాలన్నదే నా కోరిక. నీకు తెలిసి ఇంకొకరున్నారు. నీకు తెలియక ఎంతమంది వున్నారో? ఈ రోజు ఒక క్షమాపణ మాత్రమే అడి గాడు ముందు ముందు ఇలాంటి క్షమాపణలు అడుగుతూనే ఉంటాడేమో! ఎలా చెప్పగలం? ఈ రోజు అతన్ని మర్చిపోవడానికి నీవు బాధపడవచ్చు. కానీ అతణ్ణి చేసుకుని ముందు ముందు బాధప డేకన్నా ఇది చాలా చిన్నది- అని నా నమ్మకం. రేఖ అతణ్ణి ఎంతగా ప్రేమించి వుంటే తనే 'వెళ్లి నువ్వంటే నాకిష్టం' అని చెప్పి వుంటుంది? ఇప్పుడు ఎందుకు ఛీ కొట్టింది? అతని గురించి తెలుసు కొంది కాబట్టి. ఇలాంటి చీప్ మెంటాల్టీ వున్న వాడిని కోరుకోవడంలో అర్థం లేదు. నువ్వే ఆలో చించు అందం, డబ్బు కంటే వ్యక్తిత్వం, మంచి మనసు ముఖ్యం. నీ నిర్ణయం కోసం రేపంతా ఎదురుచూస్తుంటాను. ఓకేనా! మనకు లభించిన దానికన్నా మంచిది దొరికే అవకాశం ఉన్నప్పుడు, ఎందుకు రాజీపడాలి? మనం రాజీ పడకూడ నివి కూడా కొన్ని ఉంటాయి. పద ఇంటికి వెళ్దాం అంటూ ముందుకు సాగారు సంజన, సాహితులు.

మరునటి రోజు ఉదయం స్వచ్ఛమైన చిరున వ్వుతో, సరికొత్త సంజనగా- జయశేఖర్ ఆలోచ నలకు దూరమైన మనసుతో సాహితి దగ్గరకు బయలుదేరింది సంజన.